# అల్లరి
ALLARI



## చెప్పుకోండి

- తొడిమె లేని పండు!
  చాలా కాలం ఉండు!?
  **- విభూతి**
- అరచేతిలో అందం..
  ఆరు నెలల యుద్ధం?
  **- గోరింటాకు**
- కోస్తే తెగదు.. కొడితే పగలదు?
  **- నీడ**

## పెద్దల మాట



నిరంతరం నేర్చుకునే
ఉపాధ్యాయుడు మాత్రమే..
చక్కటి విద్యార్థులను
తయారు చేయగలడు.

**- రవీంద్రనాథ్ ఠాగూర్**

## దారి చూపండి

**పైన ఉన్న ఉడత.. తన ఆహారాన్ని చేరే దారి చూపండి.**




## హిందీ కథ

# కైలాబ్

... ✍ పత్తిపాక మోహన్

**మన** తిక్క శంకరయ్య తాన ఒక మంచి బలిసిన గొర్రె పొట్టేలు ఉంది. ఆని దోస్తులందరి కండ్లూ దానిమీదనే ఉండేది. 'దాన్ని ఎప్పుడు కోసుకొని తిందామా!?' అని సూసేటోళ్లు. అంతట్లకే మొగులు మీదికెల్లి 'కైలాబ్' వడుతున్నదని.. అది వడుతె దునియా మొత్తం ఖతమై తదనీ, అందరూ సచ్చిపోతరని తీరొక్క తీర్గ జెప్పుకోవట్టిండ్లు. 'గొర్రె పొట్టేలును పొతం బెట్టె తందుకు గిదే అస్సలు మోకా!' అని దోస్తుగాల్లందరూ తిక్కోని తానికి వోయిండ్లు. ''వారీ! ఇయ్యాల్లనో, రేపో.. దునియా అంత ఖతమైతంది గదా! పోయే ముంగట పొట్టేలుతోని దావత్ జేసుకుందం!'' అంట అన్నరు. ''నువ్వద్దే! గట్లనే జేద్దాం!'' అన్నడు తిక్క శంకరయ్య. ఇగ ఓ ఐతారం పూట అందరు గల్మీ శెరువుకాడికి అంటలకు వోయింద్రు. గొర్రె పొట్టేలును పొతం బెట్టి.. పొయ్యి మీదికి ఎక్కిచ్చింద్రు. అంతట్లకే కల్లు గూడ అచ్చింది. తానం జేశచ్చి తిందామని తిక్కలోన్ని పొయ్యికాడ గూసోవెట్టి, బట్టలు ఆన్నే వెట్టి ఈత గొట్టనీకి పోయింద్రు దోస్తుగాళ్లు. కొద్దిసేపటికే పొయ్యిల మంట సల్లారవట్టింది. యాడ సూశినా తిక్కలోనికి కట్టెలు కానరాలె. అటీటు సూస్తె.. దోస్తుగాళ్ల బట్టలు గనవడ్డయి. ఒక్కొటొక్కటే మంటల ఏసుకుంట కూర ఉడికిచ్చిండు తిక్కోడు. ఈత గొట్టినోళ్లు అచ్చి సూత్తె ఆళ్ల బట్టలు గనవడలె! ''మా బట్టలు ఏమైనయిరా!'' అంట అడిగితే.. ''మంట సల్లారవట్టిందని పొయ్యిల వెట్టిన!'' అంట జెప్పిండు. ''దిమాకున్నదారా!'' అని ఆళ్లు గరానికి రాంగనే.. ''వారీ! మీరే జెప్తిరి.. దునియా ఖతమైతందని! ఖతమయ్యేటోళ్లకు బట్టలెందుకని..'' అంట జెప్పి, పొట్టేలు కూర దినవట్టిండు.



## మీకు తెలుసా?

లిఫ్ట్‌లను వాడిన తొలి ప్రసిద్ధ నిర్మాణం.. పారిస్‌లోని ఈఫిల్ టవర్. పర్యాటకుల సౌకర్యం కోసం 1889లోనే ఇందులో ఐదు లిఫ్ట్‌లను ఏర్పాటుచేశారు. విశేషం ఏమిటంటే.. ఆ ఐదు లిఫ్ట్‌లలో రెండు ఇప్పటికీ చక్కగా పనిచేస్తున్నాయట.



## పూరించండి




**బొమ్మల ఆధారంగా ఖాళీలను పూరించండి.**

## పద్యం - భావం

**నీళ్లలోని మీను నెఱిమాంస మాశించి**
**గాలమందు జిక్కుకరణి భువిని**
**ఆశ దగిలి నరుడు నాలాగె చెడిపోవు**
**విశ్వదాభిరామ! వినుర వేమ!**

**తాత్పర్యం :** నీటిలో జీవించే చేప.. మాంసాన్ని ఆశించి గాలానికి చిక్కుతుంది. అలాగే, మనిషి కూడా.. లేనిపోని ఆశల కోసం తాపత్రయపడుతూ తన జీవితాన్ని నాశనం చేసుకుంటాడు.